
“ మనం మన కోసం చేసేది మనతోనే అంతరించి పోతుంది.. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచిపోతుంది ”



మహాత్మా గాంధీ

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 294 | సోమవారం 11 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## మాతో జట్టుకట్టండి

# అభివృద్ధికి సహకరిస్తాం


- సీఎం రేవంత్‌రెడ్డితో ప్రధాని మోడీ
- రూ.9,377 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

హైదరాబాద్– సూర్య వాస్తవం

తెలంగాణ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామనీ, దానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో జట్టు కట్టాలని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని రూ.9,377 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు వర్చువల్‌లో శంకుస్థాపనలు

- మిగతా 2లో..

# విజయ్ అను నేను..



- తమిళనాడు సిఎంగా ప్రమాణ స్వీకారం
- తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం
- రాహుల్ గాంధీ, పలువురు ప్రముఖులు హాజరు
- ఉచిత విద్యుత్‌కు తొలి సంతకం

చెన్నై – సూర్య వాస్తవం

తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా తమిళ వ్రెటి కజగం (టివికె) అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని జవహరల్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆదివారం ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. విజయ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. విజయ్ ప్రమాణస్వీకారాన్ని మొదలు పెట్టగానే ఆయన అభిమానులు, టివికె కార్యకర్తలు, మద్దతుదారులు ఒక్కసారిగా కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, విజయ్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

- మిగతా 2లో..

## ఈ ఏడాది యధావిధిగా

# ఇంటర్ అడ్మిషన్లు

- పాఠశాల విద్యపై శాసనసభలో చర్చించాకే నిర్ణయం
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ – సూర్య వాస్తవం

ఈ ఏడాది యధావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై ఆయన ఆదివారం సంబంధిత అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, విలీన ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకూడదని పాత పద్ధతిలో అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి సీబీఎస్‌ఈలో తరహాలో 11, 12 తరగతులు

- మిగతా 2లో..

# మిత్రులారా కుశలమా...

- చంద్రబాబు ఇంటికి వెళ్లి గంటకుపైగా ప్రధాని మంతనాలు
- పవన్‌ను ఇంటికెళ్లి పరామర్శ



హైదరాబాద్ – సూర్య వాస్తవం

ప్రధాని మోడీ ఎన్‌డిఎ మిత్రపక్షాలను మచ్చిక చేసుకుంటున్నారు. అందుకోసం ఏ చిన్న అవకాశాన్నీ వదులు కోవడం లేదు. అధికారిక పర్యటనల్లో కూడా సహజశైలికి భిన్నంగా వ్యవహరిస్తూ నేతల ఇళ్లకు వెళ్లి మరీ ప్రసన్నం చేసుకుంటున్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ... అధికారిక కార్యక్రమాల అనంతరం హైటెక్ సిటీ సమీపంలో తన కార్పొరేట్ మిత్రుడి ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్... మోడీకి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను పలకరించి కుశల ప్రశ్నలు అడిగిన మోడీ... చంద్రబాబుతో కలిసి అల్పాహారాన్ని

- మిగతా 2లో..

## అసోం ముఖ్యమంత్రిగా

# మళ్లీ హిమంత బిశ్వ శర్మ

- అస్సాం ముఖ్యమంత్రిగా రెండోసారి హిమంత బిశ్వ శర్మ
- మే 12న గౌహతిలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- బీజేపీ, ఎన్డీఏ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో ఈ పరిణామం



2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




## అనుమతులివ్వండి...

# ఆదాయం పెంచుతాం

- ఎన్నికలప్పుడే రాజకీయాలు... ఇప్పుడు అభివృద్ధే లక్ష్యం :
- ప్రధానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్– సూర్య వాస్తవం

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ అనుమతులు ఇస్తే, రాష్ట్ర ఆదాయం పెంచి, కేంద్రానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తామని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని

- మిగతా 3లో..



# నేడు ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన

- కేంద్ర మంత్రులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి
- సీఐఐ బిజినెస్ సమ్మిట్ కు హాజరు కానున్న చంద్రబాబునాయుడు
- రాత్రికి ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస

# రేపటి నుంచి ఇపిసెట్




3లో



## 'మిషన్ దివ్యాస్త్ర'

# విజయవంతం..

- బహుళ లక్ష్యాలను ఛేదించే అగ్ని క్షిపణి పరీక్ష సక్సెస్
- ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగల అడ్వాన్స్‌డ్ అగ్ని క్షిపణి పరీక్ష విజయవంతం
- ఒడిశా తీరంలో ప్రయోగం.. ఎంఐఆర్‌వీ టెక్నాలజీతో పనిచేసే క్షిపణి
- ఒకేసారి పలు వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సత్తా
- ఈ విజయంతో ఇలాంటి సామర్థ్యం ఉన్న కొద్ది దేశాల సరసన చేరిన భారత్

2లో



# మిత్రులారా కుశలమా...

(మొదటిపేజీ తరువాయి)

స్వీకరించారు. అనంతరం ఇరువురు సుమారు గంటకుపైగా పలు అంశాలపై చర్చించుకున్నారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షాల సహకారం, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అనుసరించిన రాజకీయ వ్యూహాలను మోడీ చంద్రబాబు వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. తమిళనాడులో విజయ్ పార్టీకి వచ్చిన ప్రజాదరణపై కూడా చర్చ జరిగింది. ప్రధానంగా దక్షిణాదిలో ఎన్‌డిఎ బలం పెంచుకోవడంతోపాటు స్వతంత్రంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఏవిధంగా గాలం వేయాలనే దానిపై కూడా ఇరువురు సమాలోచనలు చేసినట్లు సమాచారం. తెలంగాణలో టిడిపి బలం గతంలో కంటే మెరుగుపడిందని, తెలంగాణలో బిజెపికి ప్రజాదారణ పెరుగుతోందని, ఇకపై తెలంగాణపై దృష్టి కేంద్రీ కరిస్తామని, అందుకు సహకరించాలని చంద్రబాబుని మోడీ కోరినట్టు తెలిసింది. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని ప్రజాదరణ పొంది ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందంటూ మోడీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు, ప్రభుత్వ ప్రాధాన్యాలను మోడీకి వివరించారు. కీలక ప్రాజెక్టులపై మాట్లాడేందుకు త్వరలో ఢిల్లీ వస్తానని తెలిపారు. అంతకు ముందు జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఇంటికి మోడీ వెళ్లారు. ఆయనకు పవన్ కల్యాణ్, ఆయన కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన మోడీ... పవన్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సైనస్ సమస్య కారణంగా మైక్రోసర్జరీ జరిగిందని, వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని పవన్ తెలిపారు. తమపై అభిమానంతో ఇంటికి వచ్చినందుకు మోడీకి పవన్ కల్యాణ్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మళ్లీ కలుద్దామని చెప్పిన మోడీ అక్కడ నుంచి చంద్రబాబు ఇంటికి వెళ్లారు. అనంతరం ప్రధాని అక్కడ నుంచి నేరుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు బయల్దేరి చేరుకున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఈ ఏడాది యధావిధిగా
# ఇంటర్ అడ్మిషన్లు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాలనీ, ఫలితంగా డ్రాపౌవుట్స్ గణనీయంగా తగ్గుతాయని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. 'సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొందన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పాత పద్ధతిలోనే కొనసాగాలని సర్కార్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. విలీనంతో ముడిపడిన సాంకేతిక సమస్యలను అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

## అసోం ముఖ్యమంత్రిగా
# మళ్లీ హిమంత బిశ్వ శర్మ

- అస్సాం ముఖ్యమంత్రిగా రెండోసారి హిమంత బిశ్వ శర్మ
- మే 12న గౌహతిలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- బీజేపీ, ఎన్డీఏ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో ఈ పరిణామం

గౌహతి - సూర్య వాస్తవం

అస్సాం ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత హిమంత బిశ్వ శర్మ రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం ఆయన్ను సీఎంగా నియమిస్తున్నట్లు గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆదివారం అధికారికంగా ప్రకటించారు. మే 12న ఉదయం 11:40 గంటలకు గౌహతిలోని ఖానాపరా వెటర్నరీ కాలేజ్ మైదానంలో హిమంత ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రవి కోట ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు, హిమంత బిశ్వ శర్మ రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఆదివారం గౌహతిలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో హిమంతను శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ కేంద్ర పరిశీలకులుగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీఏ శాసనసభాపక్ష నేతగా హిమంత పేరును నడ్డా ప్రకటించారు. అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) వంటి మిత్రపక్షాలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపాయి. ఇటీవల ముగిసిన అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే.

# విజయ్ అను నేను...




(మొదటిపేజీ తరువాయి)

టివికె కార్యకర్తలు, విజయ్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి రావడంతో ఇండోర్ స్టేడియంలో పండుగ వాతావరణం కనిపించింది.

**ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం**

సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ మూడు ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేశారు. ఈ మేరకు ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్ష?ణకు 'సింగప్పెన్' ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్ ఫైళ్లపై కూడా విజయ్ సంతకాలు పెట్టారు. ఈ సందర్భంగా విజయ్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.

**గుర్తుంచుకోండి.. ఒక్క పైసా తినను**

విజయ్ తన ప్రసంగంలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. తమిళనాడులో ప్రజాప్రభుత్వం వచ్చిందని చెప్పారు. సామాజిక, లౌకిక, న్యాయశకం మొదలైందని తెలిపారు. డైరెక్టర్ కుమారుడు నేడు సిఎం అయ్యాడనీ, తాను ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయికి వచ్చానని విజయ్ చెప్పారు. తనను ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారనీ, హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని విజయ్ ఈ సందర్భంగా కోరారు. "గుర్తుంచుకోండి.. విజయ్ ఒక్క పైసా కూడా ప్రభుత్వ సొమ్ము తినడు. నాకు ఆ అవసరం లేదు. నేను తప్పు చేయను. నా చుట్టూ ఉన్నవారిని చేయనివ్వను" అని అన్నారు. విద్యార్థుల కోసం విజయ్ మామ అన్నీ మంచి పనులే చేస్తాడని ఆయన హామీ ఇచ్చారు. ఒక్కటే పవర్ సెంటర్ అని, అది విజయ్ అని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రధాని సహా పలువురు శుభాకాంక్షలు**

తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టివికె అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్ కు ప్రధాని నరేంద్రమోడీసహా పలువురు నేతలు అభినందనలు తెలిపారు. విజయ్ పరిపాలన అద్భుతంగా సాగాలని, కేంద్ర ప్రబుత్వం తరపున పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.

**సిపిఎం అభినందనలు**

సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆదివారం ఎక్స్ వేదికగా సిఎం విజయ్ కు అభినందనలు తెలిపారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమిళగ వెట్రి కజగం (టివికె) అధ్యక్షుడు తిరు సి. జోసెఫ్ విజయ్ కు అభినందనలు. లౌకికవాదం, ప్రజా సంక్షేమం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం సూత్రాలను నిలబెడుతుందని, తమిళనాడు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తూ.. మీకు, మీ ప్రభుత్వానికి శు భాకాంక్షలు " అని పేర్కొన్నారు.

**ప్రారంభంలో 'తమిళ మాతృవందనం' సాంప్రదాయం కొనసాగుతుంది: మంత్రి ఆధవ్ అర్జున**

తమిళనాడులో, 'తమిళ తాయ్ వాళ్తు'ను మూడవ గీతంగా ఆలపించడం టివికె నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాదని మంత్రి అధవ్ అర్జున్ పేర్కొన్నారు. ప్రారంభంలో తమిళ తాయ్ వాళ్తు పాడాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరామని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఒక కొత్త సర్క్యులర్ ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందని తమకు తెలియజేశారని తెలిపారు. అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ తాయ్ వాళ్తు' (తమిళ మాతృ వందనం), చివరలో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందని తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున ఆదివారం ఎక్స్ లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో... మొదట 'వందేమాతరం', ఆ తర్వాత జాతీయ గీతం, చివరగా 'తమిళ తాయ్ వాళ్తు' ఆలపించిన నేపథ్యంలో మంత్రి ఆధవ్ అర్జున ఈ ప్రకటన చేశారు.

**టీవీకే మంత్రులు :**

ఎన్. ఆనంద్ (టి. నగర్ నియోజకవర్గం)
ఆధవ్ అర్జున (విల్లివాక్కం)
కె.జి. అరుణ్‌రాజ్ (తిరుచెంగోడు)
కె.ఎ. సెంగోట్టయన్ (గోబిచెట్టిపాళయం)
పి. వెంకటరమణన్ (మైలాపూర్)
సి.టి.ఆర్. నిర్మల్‌కుమార్ (తిరుప్పరంకుండ్రం)
ఎ. రాజ్మోహన్ (ఎగ్మోర్)
టి.కె. ప్రభు (కరైకుడి)
ఎస్. కీర్తన (శివకాశి)




## మాతో జట్టుకట్టండి
# అభివృద్ధికి సహకరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భరోసా ఇస్తుందనీ, నిధుల కేటాయింపులో గత పదేండ్లలో గుజరాత్‌కు సమానంగా తెలంగాణకు కూడా నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి 'సీఎం గారూ...వింటున్నారా?' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో గుజరాత్‌కు కేటాయించిన నిధులతో పోల్చి చూస్తే, తెలంగాణకు తమ హయాంలోనే అత్యధిక నిధుల్ని ఇస్తున్నామని వివరించారు. అప్పటి కాంగ్రెస్ పాలనతో పోలిస్తే ఇప్పుడు తెలంగాణకు సగం నిధులే వస్తాయని చమత్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే బడ్జెట్ రూ. వెయ్యి కోట్లు కూడా దాటేది కాదనీ, కానీ ఇప్పుడు ఒక్క తెలంగాణకే రూ. 5,500 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మౌలిక సదుపా యాలు, హైవేల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నదనీ, దీనివల్ల తెలంగాణకు భారీ లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాష్ట్రంలో సైబరాబాద్, వరంగల్ ప్రాంతాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ రెండూ ఉపాధి కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగాల్లో సైబరాబాద్ ప్రాజెక్టులు కీలకంగా మారాయని చెప్పారు. వరంగల్‌లో ప్రారంభించిన పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానికంగా భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 'తెలంగాణ వికసిస్తేనే దేశం వికసిస్తుంది' అనే నినాదంతో రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. తాను కూడా రాజకీయాలు మాట్లాడబోననీ, అయితే అభివృద్ధిలో తెలంగాణ చేరాల్సిన చోటుకి చేరలేదని అభిప్రాయ పడ్డారు. దీనికోసం తమతో కలిసి పనిచేయాలని రేవంత్ సర్కార్‌కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్రమంత్రులు జీ కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శంకుస్థాపనలు...ప్రారంభోత్సవాలు**

ప్రధాని నరేంద్ర మోడీ హెచ్ఐసీసీ వేదిక పైనుంచి వర్చువల్ పద్ధతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వాటిలో హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్ (ఎన్‌హెచ్-167): గుడెబల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో చేపట్టనున్న 4 లేన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో రూ. 2,360 కోట్లతో ఈ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,250 కోట్లతో పూర్తి చేసిన వివిధ విభాగాల పనులను ప్రారంభించారు. కాజీపేటలో రూ. 300 కోట్లతో నిర్మించిన అత్యాధునిక బైపాస్‌లైన్‌ను ప్రారంభించారు. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆవరణలో రూ. 1,700 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన పీఎం మిత్ర పార్క్‌ను జాతికి అంకితం చేశారు. హైదరాబాద్ మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ. 610 కోట్లతో నిర్మించిన అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్‌ను ప్రారంభించారు.

# 'మిషన్ దివ్యాస్త్ర' విజయవంతం..

- బహుళ లక్ష్యాలను ఛేదించే అగ్ని క్షిపణి పరీక్ష సక్సెస్
- ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగల అడ్వాన్స్‌డ్ అగ్ని క్షిపణి పరీక్ష విజయవంతం
- ఒడిశా తీరంలో ప్రయోగం.. ఎంఐఆర్‌వీ టెక్నాలజీతో పనిచేసే క్షిపణి
- ఒకేసారి పలు వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సత్తా
- ఈ విజయంతో ఇలాంటి సామర్థ్యం ఉన్న కొద్ది దేశాల సరసన చేరిన భారత్

అమరావతి - సూర్య వాస్తవం

భారత రక్షణ రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఒకే క్షిపణితో ఏకకాలంలో బహుళ లక్ష్యాలను ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెడ్ రీ-ఎంట్రీ వెహికల్ టెక్నాలజీతో కూడిన అడ్వాన్స్‌డ్ అగ్ని క్షిపణి ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్షతో దేశ రక్షణ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి మే 8న ఈ ప్రయోగాన్ని చేపట్టారు. 'మిషన్ దివ్యాస్త్ర'లో భాగంగా పరీక్షించిన ఈ అగ్ని-5 క్షిపణి, హిందూ మహాసముద్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను విజయవంతంగా ఛేదించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఎంఐఆర్‌వీ టెక్నాలజీ ద్వారా ఒకే క్షిపణిలో పలు వార్‌హెడ్‌లను అమర్చి, వాటిని వేర్వేరు లక్ష్యాలపైకి ప్రయోగించే వీలుంటుంది. గతేడాది మార్చిలో కూడా భారత్ ఈ టెక్నాలజీతో తొలి పరీక్ష జరిపింది. క్షిపణి ప్రయోగం నుంచి లక్ష్యాలను ఛేదించే వరకు మొత్తం గమనాన్ని భూమి, నౌకల ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా పర్యవేక్షించారు. నిర్దేశిత లక్ష్యాలన్నీ నెరవేరినట్లు ఫ్లైట్ డేటా ధ్రువీకరించిందని అధికారులు తెలిపారు. ఈ ప్రయోగ సమయంలో డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, భారత సైనిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ విజయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్డీవో, సైన్యం, పరిశ్రమ భాగస్వాములను అభినందించారు. పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడానికి ఈ సామర్థ్యం దేశానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. అగ్ని-5 క్షిపణి 5,000 కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఛేదించగలదు. ఈ తాజా విజయంతో అత్యాధునిక క్షిపణి టెక్నాలజీ కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది.

## అనుమతులివ్వండి...
# ఆదాయం పెంచుతాం

(మొదటిపేజీ తరువాయి)

నరేంద్రమోడీ వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దీనిలో సీఎం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ తొలుత జాతీయ భద్రత, జాతీయ అభివృద్ధే ప్రాధాన్యమనీ, ఆ తర్వాతే రాజకీయ పార్టీలు అని స్పష్టంచేశారు. ఆ స్ఫూర్తితోనే దేశ నిర్మాణం కోసం ప్రధాని వికసిత్ భారత్–2047 కటించగానే, తాముకూడా దానిలో భాగస్వాములమై, తెలంగాణ రైజింగ్–2047కు రూపకల్పన చేశామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు అనీ, ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పైనే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సహకారంతో గుజరాత్ మోడల్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు కూడా వచ్చే పదేండ్లలో కేంద్రంనుంచి ఆ తరహా సహకారాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లుకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దానికోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే మహా నగరాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. దానికోసం దేశంలోని ఆరు మెట్రో నగరాలకు సంబంధించి జాతీయ ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టులకు కేంద్రం నుంచి త్వరితంగా అనుమతులు లభించేలా ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మూసీ పునరుజ్జీవం, రెండోదశ మెట్రో రైలు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్–మచిలీపట్నం వరకు 12 వరుసల రహదారి వంటి పలు ప్రాజెక్టులను ప్రస్తావించారు.

# రేపటి నుంచి ఇఎపిసెట్

**అమరావతి – సూర్య వాస్తవం**

ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఇఎపిసెట్–2026కు ఉన్నత విద్యామండలి సర్వసిద్ధం చేసింది. ఈ నెల 12 నుంచి రెండు దశల్లో జరగనున్న ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 3,55,011 మంది అభ్యర్థులు దరఖాసక్తు చేసుకునట్లు మండలి కార్యదర్శి బి తిరుపతిరావు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంజనీరింగ్ పరీక్షకు 2,75,794 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మాకు 78,421 మంది, రెండు పరీక్షలకు 792 మంది చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 12,13, 14,15,18 తేదీల్లో ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జరగనుంది. 19,20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్ష మొత్తం 16 సెషన్లలో జరగనుంది. ఎపి, తెలంగాణలో కలిపి 142 పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రెండో సెషన్ జరగనుంది. విద్యార్థులకు ఉదయం 7.30 నుంచి మధ్యామ్నం 12.30 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. పరీక్ష ప్రాంభమైన తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదు.

# నేడు ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన

- కేంద్ర మంత్రులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి
- సీఐఐ బిజినెస్ సమ్మిట్ కు హాజరు కానున్న చంద్రబాబునాయుడు
- రాత్రికి ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస

**అమరావతి – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి ఉదయం 11.30 గంటలకు హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తోనూ సమావేశమవుతారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, నిధులకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించమన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటలకు హోటల్ తాజ్ ప్యాలెస్ లో భారత పరిశ్రమల సమాఖ్య బిజినెస్ సమ్మిట్ కు ఆయన హాజరవుతారు. అనంతరం ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్రదేవ్ సహా నీతిఆయోగ్ సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. రేపు రాత్రికి ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస చేయనున్నారు.

# 48 గంటల్లో అల్పపీడనం

## - విపత్తుల నిర్వహణ సంస్థ

**అమరావతి – సూర్య వాస్తవం**

బీహార్ నుండి జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కోస్తాంధ్ర తీరప్రాంతం వరకు ద్రోణి కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీలంక ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటి ప్రభావంతో కోస్తాంధ్రలో రానున్న 4 రోజులు, రాయలసీమలో రానున్న 2 రోజుల వరకు విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 30–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉరుములతో వర్షం పడేటప్పుడు రైతులు, పశు కాపరులు చెట్ల క్రిందకు వెళ్లొద్దని సూచించారు.



# హోర్ముజ్ ప్రతిపాదనపై అనిశ్చితి

- ఇరాన్ స్పందన కోసం అమెరికా నిరీక్షణ
- పశ్చిమ ఆసియా శాంతి చర్చలు ముమ్మరం
- అమెరికా, ఇరాన్ ఘర్షణ చాలా క్లిష్టమైనది
- అణ్వాయుధాల కోసం టెహ్రాన్ ప్రయత్నిస్తున్నట్టు ఆధారాలు లేవు: పుతిన్



**టెహ్రాన్ – సూర్య వాస్తవం**

పశ్చిమ ఆసియాలో రెండు నెలలకు పైగా కొనసాగుతున్న సంఘర్షణను ముగించేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శనివారం హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో ఉద్రిక్తతలు స్వల్పంగా తగ్గిన సంకేతాలు కనిపించాయి. ఈ సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో అమెరికా ముందుకు తెచ్చిన కొత్త శాంతి ప్రతిపాదనపై ఇరాన్ స్పందన కోసం అంతర్జాతీయ సమాజం ఇప్పుడు నిశితంగా గమనిస్తోంది. వాషింగ్టన్ ప్రతిపాదనకు ఇరాన్ త్వరలోనే స్పందిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, టెహ్రాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. ఈలోగా, పశ్చిమ ఆసియాలో ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వంపై చర్చించేందుకు రూబియో మయామిలో మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్ థానీతో సమావేశమయ్యారు. ఒక ముఖ్యమైన పరిణామంలో, ఖతార్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్తున్న ఒక ఎల్‌పిజి గ్యాస్ ట్యాంకర్ శనివారం హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించింది. సంఘర్షణ ప్రారంభ మైనప్పటి నుంచి ఇలా జరగడం ఇదే మొదటిసారి.


మధ్యవర్తిత్వ ప్రయత్నాల్లో పాలుపంచుకుంటున్న దేశాలతో విశ్వాసాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగానే ఇరాన్ ఈ ప్రయాణానికి అనుమతి ఇచ్చిందని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరియు ఇంధన మార్కెట్లపై దీని ప్రభావం పెరుగుతున్నందున, ఈ సంఘర్షణను ముగించాలని అన్ని పక్షాలపై ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతోంది. శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఈ ప్రాంతంలో చెదురుమదురు ఘర్షణలు జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఇరాన్ ఓడరేవులోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న రెండు నౌకలను అమెరికా యుద్ధ విమానాలు అడ్డగించి వెనక్కి పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, శుక్రవారం ఇరాన్ నుండి ప్రయోగించిన క్షిపణులు , డ్రోన్‌లను తాము అడ్డుకున్నామని, ఈ దాడిలో ముగ్గురు గాయపడ్డారని యూఏఈ పేర్కొంది.

**అమెరికా నౌకలపై క్షిపణులు గురిపెట్టాం దాడులు చేస్తే తీవ్ర ప్రతీకారం : ఐఆర్‌జీసీ వార్నింగ్**

ఇరాన్ చమురు ట్యాంకర్లు, వాణిజ్య నౌకలపై ఎలాంటి దాడి జరిగినా పశ్చిమాసియా అమెరికా స్థావరాలపై, శత్రు నౌకలపై భారీ ప్రతిదాడి ఉంటుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్ జీసీ) నావికాదళం హెచ్చరించింది. శుక్రవారం రెండు ఇరాన్ చమురుట్యాంకర్లపై అమెరికా దాడి చేసిన నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వ టీవీ ద్వారా నౌకాదళం ఈ హెచ్చరిక చేసింది. అయితే ఇరాన్ ఓడరేవుల వద్ద తాము విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించేందుకు యత్నించిన రెండు ఇరాన్ ట్యాంకర్లను శుక్రవారం నిలిపివేసినట్టు అమెరికా సైన్యం తెలిపింది. దానికి కొన్నిగంటల ముందు మూడు యుద్ధనౌకలపై దాడులను తిప్పికొట్టామని పేర్కొంది. జలసంధిలోని ఇరాన్ సైనిక స్థావరాలపై దాడులు చేశామని అమెరికా సైన్యం వెల్లడించింది. యుద్ధం ముగించడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలపై ఇరాన్ స్పందన కోసం ట్రంప్ సర్కార్ ఎదురుచూస్తోంది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని టెహ్రాన్ అణు కార్యక్రమం నిలిపివేయాలనే అంశాలపై టెహ్రాన్‌కు అమెరికా కొన్ని ప్రతిపాదనలు చేసింది. వీటిపై ఇరాన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. మరోవైపు సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని ఇరాన్ ఉన్నతాధికారి చెప్పారు. యుద్ధం ప్రారంభంలో జరిగిన దాడుల్లో మొజ్తబా మోకాలు, వెన్నుకు గాయాలు అయ్యాయని అవి చాలావరకు నయమయ్యాయని తెలిపారు.

## ఇరాన్ పై దాడుల కోసం
# ఇరాక్‌లో ఇజ్రాయిల్ రహస్య స్థావరం

- ఇరాన్‌పై యుద్ధం ప్రారంభానికి ముందే ఏర్పాటు - ఇజ్రాయిలీ పైలట్లను రెస్క్యూ చేయడమే లక్ష్యం
- బండారం బయటపెట్టిన ఇరాకీ గొర్రెల కాపరి - అమెరికన్ మీడియా సంచలన కథనం



**టెహ్రాన్ – సూర్య వాస్తవం**

ఇరాన్‌పై వైమానిక దాడుల కోసం ఇరాక్‌లో రహస్య సైనిక స్థావరాన్ని ఇజ్రాయిల్ నిర్మించిందంటూ ప్రముఖ అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ఇరాక్‌లోని ఓ ఎడారిలో ఏర్పాటుచేసిన ఈ సీక్రెట్ సైనిక స్థావరం కేంద్రంగా ఇజ్రాయెలీ ప్రత్యేక దళాలు పనిచేశాయని తెలిపింది. ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ వైమానిక దళాలు నిర్వహించిన సైనిక ఆపరేషన్లకు రవాణాపరమైన హబ్‌గా ఈ స్థావరం పనిచేసిందని పేర్కొంది. తదుపరిగా ఇరాక్ సైనిక దళాలు దీన్ని గుర్తించి సమీపించడంతో, వాటిపైనా ఈ స్థావరం నుంచే వైమానిక దాడులు చేశారని కథనంలో ప్రస్తావించారు. ఇరాన్‌పై యుద్ధం ప్రారంభం కావడానికి (ఫిబ్రవరి 28కి) కొద్దికాలం ముందే, అమెరికాకు సమాచారాన్ని అందించి ఇరాక్‌లో ఈ రహస్య స్థావరాన్ని ఇజ్రాయెల్ నిర్మించిందన్నారు. ఇజ్రాయెలీ సైనిక వ్యవహారాలతో సంబంధాలున్న వ్యక్తులు, అమెరికా అధికార వర్గాలను ఉటంకిస్తూ ఈ కథనాన్ని ప్రచురించడం గమనార్హం.

**పైలట్ల సెర్చ్ అండ్ రెస్క్యూ కోసమే!**

అమెరికన్ మీడియా సంస్థ కథనం ప్రకారం, ఇరాక్‌లో ఇజ్రాయిల్ నిర్మించిన రహస్య సైనిక స్థావరం కేంద్రంగా సెర్చ్ అండ్ రెస్క్యూ టీమ్‌లు పనిచేశాయి. వైమానిక దాడులు చేసే క్రమంలో ఒకవేళ ఏదైనా ఇజ్రాయెలీ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేస్తే, ఈ రహస్య స్థావరంలోని సెర్చ్ అండ్ రెస్క్యూ టీమ్‌లు ఇరాన్ భూభాగంలోకి వెళ్లి పైలట్ల కోసం గాలింపు చర్యలను చేపట్టేలా ఇజ్రాయెల్ ప్లాన్ చేసుకుంది. అయితే యుద్ధం సమయంలో ఇజ్రాయెల్‌కు చెందిన ఏ ఒక్క యుద్ధ విమానపు పైలట్‌కూ ఇరాన్ భూభాగంలో దిగాల్సిన అవసరమే రాలేదు.

**సాయం చేస్తామన్న ఇజ్రాయిల్- అమెరికా నో**

2026 ఏప్రిల్ 3న అమెరికాకు చెందిన ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాన్ని ఇరాన్ దళాలు కూల్చేశాయి. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సమీప ప్రాంతాలపై వైమానిక దాడులు చేస్తుండగా ఆ విమానాన్ని కూల్చారు. ఆ సమయంలో అమెరికాకు సాయం చేసేందుకు ఇజ్రాయిల్ ముందుకొచ్చిందని అమెరికన్ మీడియా సంస్థ కథనం తెలిపింది. అమెరికన్ పైలట్ల గాలింపు కోసం ఇరాక్‌లోని తమ రహస్య స్థావరం నుంచి సెర్చ్ అండ్ రెస్క్యూ టీమ్‌లను ఇరాన్‌లోకి పంపుతామని ఇజ్రాయిల్ ప్రతిపాదించిందని పేర్కొంది. అయితే ఇరాన్‌లో చిక్కుకున్న ఇద్దరు అమెరికన్ పైలట్ల ఆచూకీని అమెరికా సైన్యం సొంతంగానే గుర్తించి, వారిని కాపాడుకుంది. అమెరికా ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను నిర్వహించిన రోజున, దానికి మద్దతు ఇచ్చేలా, భద్రత కల్పించేలా ఇజ్రాయెల్ వైమానిక దాడులను నిర్వహించింది.

**గొర్రెల కాపరి సమాచారంతో బండారం బట్టబయలు**

అమెరికన్ మీడియా సంస్థ కథనం ప్రకారం, మార్చి మొదటివారంలో ఇరాక్‌లోని ఒక మారుమూల ఎడారి ప్రాంతంలో హెలికాప్టర్ల కదలికలు సహా అసాధారణ సైనిక కార్యకలాపాలు జరిగాయి. ఇదంతా ఒక ఇరాకీ గొర్రెల కాపరి చూశాడు. ఈ సమాచారాన్ని అతడు ఇరాకీ అధికారులకు ఇచ్చాడు. దీంతో వెంటనే దర్యాప్తు కోసం ఇరాకీ దళాలను అక్కడికి (ఇజ్రాయిల్ రహస్య స్థావరం వద్దకు) పంపారు. ఇరాకీ దళాలు ఆ స్థావరానికి చేరుకోకుండా నిరోధించడానికి ఇజ్రాయిల్ వైమానిక దాడులను నిర్వహించింది. ఈ దాడిలో ఒక ఇరాకీ సైనికుడు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి.

**ఆ స్థావరం అమెరికాదని భావించిన ఇరాక్**

ఇరాక్ భూభాగంలో ఇరాక్ సైనికులపై విదేశీ దళాలు దాడులు చేయడాన్ని ఇరాకీ ప్రభుత్వం ఆనాడు తీవ్రంగా ఖండించింది. తమ సైన్యంపై జరిగిన ఈ దాడి అత్యంత బాధ్యతా రహితమైందని ఇరాక్ కేంద్ర భద్రతా సంస్థ (జాయింట్ ఆపరేషన్స్ కమాండ్) డిప్యూటీ కమాండర్ ఖైస్ అల్ ముహమ్మదావి ఆనాడు మండిపడ్డారు. ఇరాక్ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే పలు విదేశీ శక్తులు ఎడారిలో సైనిక కార్యకలాపాలను నిర్వహించాయని ఆయన వెల్లడించారు. ఇది అమెరికా పనే అయి ఉండొచ్చని ఆ సమయానికి ఇరాక్ సర్కారు భావించింది. దీంతో అప్పట్లో అమెరికాపై ఐక్యరాజ్యసమితికి ఇరాక్ ఫిర్యాదు చేసింది. ఇంతకీ ఇరాకీ దళాలపై దాడులు చేసిన బలగాలు ఏ దేశాలవి అనే దానిపై ఆనాడు ఇరాకీ, అరబ్ మీడియా అంతటా విస్తృతమైన ఊహాగానాలు చెలరేగాయి. ఇరాక్‌లో ఆ రహస్య స్థావరాన్ని నిర్వహించింది ఇజ్రాయిలే అని అమెరికన్ మీడియా సంస్థ కథనంతో ఎట్టకేలకు ఇప్పుడు వెలుగులోకి వచ్చింది.

# తమిళనాడులో కాంగ్రెస్ మద్దతుతో టీవీకే అధికారంలోకి రావడం హర్షనీయం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** తమిళనాడులో కాంగ్రెస్ మద్దతుతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కావడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ, సిపిఎం, విసీకే,ఐయూఎంఎల్ పార్టీలు తమిళ నాడులో టీవీ కె పార్టీకి మద్దతు ఇచ్చాయన్నారు. బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది అన్నారు. దక్షిణాదిలో ఇప్పటికే కేరళ, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇప్పుడు తమిళనాడులో కూడా కాంగ్రెస్ మద్దతుతో టీవీ కె ప్రభుత్వం ఏర్పాటు కావడం హర్షనీయమన్నారు. ఈ సరళి ఇలాగే కొనసాగితే 2029 లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తులసి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాల వాహనం బోల్తా

## - రోడ్డుపై చెల్లాచెదురుగా పాల ప్యాకెట్లు



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** కూడేరు మండల పరిధిలోని శివరాంపేట సమీపంలో ఘోర ప్రమాదం తప్పింది. ఆదివారం తెల్లవారుజామున పాల ఉత్ప త్తులను తరలిస్తున్న ఒక వాహనం ప్రమాదానికి గురై రోడ్డు పక్కన బోల్తా పడింది., ఉరవకొండ వైపు వెళుతుండగా అకస్మాత్తుగా వాహనం ఆక్సిల్ విరగడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయారు. వాహనం బోల్తా పడటంతో అందులోని పాల ప్యాకెట్లు, పెరుగు డబ్బాలు రోడ్డుపై, పక్కన ఉన్న గుంతలో చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాల య్యాయి. ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించారు. ఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను వాహనం నుండి బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు.

# పొత్తులు, వెన్నుపోట్లపై బీజేపీ మాట్లాడటం హాస్యాస్పదం




**మడకశిర - సూర్య వాస్తవం :** మడకశిర ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్ ఆదివారం మీడియ తో మాట్లాడుతూ, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం, ఆ తర్వాత రాజకీయ అవసరాల కోసం అదే పార్టీలను పక్కన పెట్టడం పాతరేయడం బీజేపీకి, ప్రధాని మోడీకి అలవాటైన విద్య అని ఆయన విమర్శించారు. తమిళనాడులో తమిళగ వెట్రి కళగం పార్టీకి కాంగ్రెస్ మద్దతు ఇవ్వడంపై బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేసే ముందు బీజేపీ తన గత చరిత్రను చూసుకోవాలని, వారి తీరు "గురువింద గింజ తన నలుపు ఎరగదు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**వేంపల్లె - సూర్య వాస్తవం :** స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం టిడిపి బిసి నేత దక్కారమేష్,తల్లీ దక్కా గంగోజమ్మ 5వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అన్నదానంతో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దక్కారమేష్ మాట్లాడుతూ సమాజంలోని నిరాశ్రయుల పట్ల, అనాథల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తన తల్లి వర్ధంతి వేడుకలను అనాథ వృద్దుల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సేవా భావం కలిగి అనాథలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దక్కా చంద్రకళ, దివ్యశ్రీ, వెంకట వీర భార్గవ్, బొల్లు, అనంతరాధ తదితరులు పాల్గొన్నారు.



# నాగ రత్నమ్మను సన్మానించిన తులసిరెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా వేంపల్లె సంఘం వీధికి చెందిన నామా నాగ రత్నమ్మను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ అన్న శ్రీరామచంద్రుని సూక్తులను గుర్తు చేశారు. కన్నతల్లి, కన్న భూమి ఆ స్వర్గసీమ కంటే మిన్న అని దీని అర్థం. మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ అని మన పెద్దలు అన్నారు. తల్లి,తండ్రి,గురువు అతిథి దైవంతో సమానమని దీని అర్థం. అమ్మ అను మాట కమ్మనైనది. అమ్మ అను పదములో అమృతం ఉంది. మాటలకందని మమతల బంధం అమ్మ.కల్తీ లేని ప్రేమ తల్లి ప్రేమ అని తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి సంగం వీదికి చెందిన నామ నాగ రత్నమ్మ దంపతులది పేద కుటుంబం. తాను టైలరింగ్ నేర్చుకుని,తద్వారా కుటుంబాన్ని పోషించుకుంటూ ఆ పొదుపు చేసిన డబ్బుతో తన కొడుకు ప్రసాదును వేంపల్లి చైతన్య హై స్కూల్ లో చదివించింది. నెల్లూరు నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివించింది. హైదరాబాదులో ఐఐటి కోచింగ్ ఇప్పించింది. ప్రతిష్టాత్మకమైన ఖరగ్ పూర్ లో ఐఐటీ చదివించిందని తులసి రెడ్డి వివరించారు. తాను ఎంత కష్టపడ్డా కొడుకు బాగుపడితే చాలు అని తల్లి నాగ రత్నమ్మ భావించింది. తల్లి ప్రేమ ముందు పేదరికం ఓడిపోయింది. కొడుకు ప్రయోజకుడు అయ్యాడు.అదే తల్లి ప్రేమ అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రీనాథ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## - కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే





**పామిడి- సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు , శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రేరణ డాక్టర్ దిష్టి మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్,ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు. పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాం రావు మాట్లాడుతూ.కళ్ళు మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యానించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర ప్రేరణ డాక్టర్ దీప్తి డ. కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందిని పరీక్షించి అందులో 80మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె.రఘువీర్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు నూరు (100) మొక్కలను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో మానవ హక్కుల కమిషన్, డ. పర్యావరణ పరిరక్షణ దక్షణ భారత దేశ సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ కోశాధికారి డి. షేక్షావలి, ఉపకార్యదర్శి ముం డే షేక్షావలి. క్లబ్ నిర్వాహకుడు ఆర్.ఎం.పి వైద్యులు గంగ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్రా నరేష్ కుమార్, డైరెక్టర్స్ అమర్నాథ్ రెడ్డి పట్ర రాకేష్, అంజి నాయక్ వినోద్ కుమార్ నల్లయ్య శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివ, శంకర హాస్పిటల్ సిబ్బంది, లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతా భిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన



**పెద్దవడుగూరు - సూర్య వాస్తవం :** తాడిపత్రి నియోజకవర్గం, పెద్దవడుగురులో మహిళలు, చిన్నారుల భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం అత్యంత ప్రశంసనీయం. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. మహిళా భద్రత, సాంకేతికత శ్రీరక్ష పోర్టల్ మహిళలకు ఆపద సమయంలో తక్షణ సహాయం అందించేందుకు ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. క్షేత్రస్థాయిలో మహిళల రక్షణ కోసం నిరంతరం పనిచేసే శక్తి టీమ్స్ సేవలను ఎలా పొందాలో అవగాహన కల్పించారు. సామాజిక సమస్యల నియంత్రణ యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండటం, అక్రమ రవాణాపై సమాచారం అందించడంపై పోలీసు అధికారులు సూచనలు చేశారు. సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి పాటించాల్సిన నిబంధనల గురించి చర్చించారు. అత్యవసర సమయాల్లో పోలీసులను సంప్రదించడానికి డయల్ 100 లేదా 112 ను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో మహిళలకు వివరించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, అనంతపురం మహిళా పీఎస్ సీఐ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు పోలీసు వ్యవస్థ, సామాన్యుల మధ్య దూరాన్ని తగ్గించడానికి ఇలాంటి సదస్సులు ఎంతో తోడ్పడతాయి. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవ్వడం అనేది మార్పుకు సంకేతం. మహిళలు తమ హక్కులను తెలుసుకుని, అప్రమత్తంగా ఉన్నప్పుడే సురక్షితమైన సమాజం సాధ్యమవుతుంది.

# 60 మంది మాతృమూర్తులకు ఘన సత్కారం

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ సాగింది. తల్లుల త్యాగం, ప్రేమ, సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాస్టర్ ఆరోగ్య స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ముందుగా మాతృమూర్తులతో కలిసి కేక్ కట్ చేసి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తల్లుల ఆశీర్వాదాలు తీసుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ఆరోగ్య స్వామి మాట్లాడుతూ, తల్లి ప్రేమకు ప్రపంచంలో సమానం లేదని, ప్రతి వ్యక్తి జీవితంలో తల్లి పాత్ర అమూల్యమని అన్నారు. గోటూరు చిన్నప్ప మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మాతృమూర్తుల పాత్ర ఎంతో గొప్పదని, తల్లిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మాతృమూర్తుల సేవలను గుర్తిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సుమారు 60 మంది మాతృమూర్తులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కాన్వెంట్ సిస్టర్స్ దయ, చర్చ్ సంఘ పెద్దలు దమియన్ రెడ్డి, అచ్చువెల్లి చిన్నపరెడ్డి, పుట్రానిపేట చిన్నపరెడ్డి, పేతురు, దాసు, దొరస్వామి, ఉపదేశులు తదితరులు పాల్గొన్నారు.



# పామిడి మేజర్ సర్పంచ్‌గా జనసేన పార్టీకి అవకాశాన్ని కల్పించండి

**- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు**



**పామిడి - సూర్య వాస్తవం :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ అధ్యక్షతన డిలిమిటేషన్ అత్యంత కీలకమైన సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన అధ్యాయనం తదితర ముఖ్యమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల విభజన గురించి అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది. గుత్తి, పామిడి, యాడికిని కలుపుకొని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. మరి ముఖ్యంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి పామిడి మండల మేజర్ పంచాయతీలో జనసేన పార్టీ పోటీ చేసే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా అలాగే మండలంలో మరికొన్ని స్థానాలలో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేయడానికి నాయకులకు అవకాశం కల్పించవలసిందిగా వారికి తెలియజశారు. ఈ సందర్భంగా వారు ఖచ్చితంగా రిజర్వేషన్ల ప్రకారంగా ఏఏ సామాజిక వర్గానికి కేటాయించబడుతుంది అన్నది వెలువడగానే అక్కడ ఖచ్చితంగా పార్టీ తరఫున బలమైన వ్యక్తులనే నిలబెట్టి గెలిపించుకునే విధంగా ముందుకు వెళదామని దానికి మీరందరూ సన్నద్ధం కావాలని దిశ నిర్దేశాన్ని అందించడం జరిగింది. ఇదే సందర్భంలో జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే జనసేన పార్టీ నాయకులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి గెలిపించుకోవడానికి ముందు ఒటానని భరోసాని కల్పించారు.

## గండిక్షేత్ర మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న బీటెక్ రవి



**చక్రాయపేట - సూర్య వాస్తవం :** ఆధ్యాత్మికకు, ఆరాధనకు నిలయమైన గండి క్షేత్రంలో జరుగు మహా కుంభాభిషేకానికి ముఖ్యఅతిథిగా ఆదివారం పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి విచ్చేశారు. పవిత్రమైన గండిక్షేత్రంలో వైభవంగా నిర్వహించిన మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించిన ఆయన, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గండిక్షేత్రం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని గండిక్షేత్రం వంటి పుణ్యక్షేత్రాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని, బీటెక్ రవి అన్నారు. మహాకుంభాభిషేక మహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు, పాలకమండలి చైర్మన్, సభ్యులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని బీటెక్ రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ శ్రేణులు



**పులివెందుల - సూర్య వాస్తవం :** ఇటీవల నూతనంగా వివాహం చేసుకున్న వధూవరులను పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి బీటెక్ రవి, వేంపల్లి మండలం అధ్యక్షులు అజ్జుగుట్ట రఘునాథరెడ్డి లు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పులివెందుల పట్టణానికి చెందిన ఒంటెద్దు శివారెడ్డి ల కుటుంబ సభ్యులను కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం మండపంలో పలువురు ఆప్యాయంగా పలకరించగా వారితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హై లెవెల్ కమిటీ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, పులివెందుల పట్టణ నియోజకవర్గ మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, కడప జిల్లా కార్యదర్శి అక్కులగారి విజయకుమార్ రెడ్డి, తొండూరు మళ్ళీ కర్జున తదితరు నాయకులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**పెద్దపప్పూరు - సూర్య వాస్తవం :** పెద్దపప్పూరు మండలంలో ఎస్ఐ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్‌కు నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి అక్రమ లేదా అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని రౌడీ షీటర్లకు పోలీసులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఠాలుగా ఏర్పడి అలజడులు సృష్టించకూడదు. డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వాడకం, సరఫరాపై, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా, దౌర్జన్యాలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీసులు తేల్చి చెప్పారు.



## కాంగ్రెస్ మద్దతుతో విజయ్ సీఎం కావడం హర్షనీయం

**- బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది**

**- అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్**



**రాయచోటి-సూర్య వాస్తవం:** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తమిళనాడు రాష్ట్రంలో తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వం ఏర్పాటు కావడం సంతోషకరమైన విషయమని అన్నమయ్య డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ సెక్రటరీ అమీర్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ, సిపిఎం, విసీకే,ఐయూఎంఎల్ పార్టీలు తమిళనాడులో టీవీ కె పార్టీకి మద్దతు ఇచ్చారని చెప్పారు. బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది అన్నారు. దక్షిణాదిలో ఇప్పటికే కేరళ, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇప్పుడు తమిళనాడులో కూడా కాంగ్రెస్ మద్దతుతో టీవీ కె ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో సంతోషాన్ని, ఆనందాన్ని, ఉత్సవాన్ని నింపిందిన్నారు. ఈ జ్ఞానాన్ని ఇలాగే కొనసాగితే రేపు వచ్చే లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మోడీని గద్దె దించి ఇంటికి సాగనంపి ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమని ఈ సందర్భంగా అమీర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు మీద దాడిని ఖండిస్తున్నాం

**- బిజెపి నాయకులు**

**పామిడి- సూర్య వాస్తవం :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి మీద జరిగినటువంటి దాడిని పామిడి మండల బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలో భాగమైన సనాతన ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు హిందూ సోదరులతో కలిసి ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణకు అక్కడికి వెళితే పోలీస్ శాఖ వారు హిందువుల మీద దాడి చేస్తున్న విషయాన్ని గమనించి ఆ దాడిని అధ్యక్షులు ఆపడానికి వెళితే అధ్యక్షుని మీద దాడి చేసిన డిఎస్పీని డిస్మిస్ చేయాలి. ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి మీ శాఖకు సంబంధించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి దృశ్యాల్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలి మనం హిందూ దేశంలో ఉన్నామా ఇతర దేశాల్లో ఉన్నామా భారతదేశం, బీజాలు లేని వారు హిందూ దేవాలయాలని హిందువులను ప్రాణాలు తీసినటువంటి మతోన్మాది అయినటువంటి టిప్పుసుల్తాన్ విగ్రహ ఏర్పాటుకి బీజేపీ ఎప్పుడు వ్యతిరేకమే ముస్లిములలో ఆణిముత్యం వంటి వాడైనా అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటుని బీజేపీ సాధారంగా ఆహ్వానిస్తోంది.



## హనుమాన్ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**- కాషాయమయమైన ఆలయాలు**

**పులివెందుల - సూర్య వాస్తవం :** మే 12వ తేదీ హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని అన్ని ఆలయాలు కాషాయమయమై వేడుకలకు సిద్ధమయ్యాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రాచీనమైన గండి క్షేత్రం మొదలుకొని పులివెందులలోని పలు అంజన్న ఆలయాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



వాటిలో భాగంగానే ఆలయాలు నూతన రంగులతో ఆధ్యాత్మిక శోభతో కాషాయమయం కాగా మంగళవారం ఉదయం నుంచే విశేష పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా సాయంకాల సమయాన శోభాయాత్ర కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేసేందుకు అందరి సహాయ సహకారాలను అభ్యర్థించడం జరుగుతోంది. వీటిలో భాగంగానే పులివెందులలోని మార్కెట్ ఆంజనేయస్వామి, తూర్పు ఆంజనేయస్వామి, కోతి సమాధి, కదిరి రోడ్డు నందు గల అభయాంజనేయ స్వామి, సింహాద్రిపురం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలలో వేడుకలు కొనసాగనుండగా పులివెందులలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద పురాతనమైన ఆంజనేయ విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని ఇప్పటికే ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగుతుండగా మంగళవారం రోజున అంజన్న విగ్రహ ప్రతిష్ట కొరకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాల విజయవంతానికి ఆయా ఆలయ కమిటీలు పిలుపునిచ్చాయి.

## భ్రమరాంబిక దేవి కరుణించి కాపాడమ్మా

**- అమ్మవారికి 108 బిందెల కలిశాభిషేకాలు**

**- ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన భ్రమరాంబికా దేవి**

**వేముల - సూర్య వాస్తవం :** వేముల మండలంలో మబ్బు చింతలపల్లిలో యూసిఐఎల్ యురేనియం ఫ్యాక్టరీ దారి వద్ద కొలువై ఉన్న శ్రీభ్రమరాంబికా దేవి ఆలయంలో ఆదివారం ఉదయాస్తమాన గురుస్వామి వెంకటరావి రెడ్డి ఆధ్వర్యంలో అమ్మ వారికి 108 బిందెల కలిశా పూజ పంచా మృత అభిషేక కైకరియాలు కుంకు మార్చన కార్యక్రమాలు వేదమంత్రో చారనతో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. వాటిలో భాగంగా అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకట్ర మిరెడ్డి మాట్లాడుతూ ఎంతో మహిమగల భ్రమరాంబిక దేవి ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి మహా నైవేద్యం కాయ కర్పూరాలు సమర్పించి విశేష పూజ నిర్వహించే అమ్మవారు ఆశీస్సులు పొందడం జరిగిందని, సాయంకాల సమయాన 108 దీపాలంకరణ పల్లకి సేవ విశేష పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం

### - ప్రత్యేక పూజలు ఎమ్మెల్సీ దంపతులు



**పులివెందుల – సూర్య వాస్తవం:**పులివెందుల పట్టణంలో, స్థానిక ఆర్టీసీ కొత్త బస్టాండ్ ప్రక్కన వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో, విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. ఈ పుణ్య కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాడు లోక కళ్యాణార్థం నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణోత్సవం నయనానందకరంగా సాగింది. ఈ పరమ పవిత్రమైన వేడుకలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మరియు వారి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని, భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవ క్రతువులో పాల్గొన్న ఈ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్", "జై హనుమాన్" స్మరణలతో మారుమోగింది. విగ్రహ పున ప్రతిష్టా మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమం అనంతరం వేద పండితులు ఎమ్మెల్సీ దంపతులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందశారు. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి వారి కృపతో, సీతారాముల ఆశీస్సులతో పులివెందుల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ :జిల్లా కలెక్టర్ రాజకుమారి

### - వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు



**నంద్యాల– సూర్య వాస్తవం:** జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ నెల 11వ తేదీ (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఎవవనెశీయుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డీలిమిటేషన్ స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన సమీక్ష సమావేశం



**మడకశిర –సూర్య వాస్తవం** : అనంతపురం జిల్లాలో జనసేన పార్టీ రాజకీయ కార్యకలాపాలు వేగవంతం కావడం కనిపిస్తోంది. ముఖ్యంగా "డీలిమిటేషన్" నియోజకవర్గాల పునర్విభజన , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వంటి కీలక అంశాలపై చర్చించడానికి జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు టీ సి వరుణ్ ఒకచోట చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలోని యోజకవర్గాల పునర్విభజన రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పరిధులు మారే అవకాశం ఉన్నందున, పార్టీ క్షేత్రస్థాయిలో ఎలా బలోపేతం కావాలనే దానిపై వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి మరియు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వంటి ముఖ్య నేతలు పాల్గొనడం వల్ల కేడర్‌లో ఉత్సాహం పెరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తన ముద్ర వేయడానికి సిద్ధమవుతోందని ఈ భేటీ స్పష్టం చేస్తోంది. ఈ సమావేశంలో మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త రంగస్వామి మరియు రాష్ట్ర దాసరి డైరెక్టర్ ఆనంద్ క్రిష్ణ పాల్గొనడం వల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని వెళ్లే ప్రయత్నం జరుగుతున్నట్లు అర్థమవుతోంది. జిల్లా రాజకీయాల్లో ఈ పరిణామాలు ఖచ్చితంగా ఆసక్తికరమైన మార్పులకు దారితీస్తాయి.

# స్వర్ణముఖికి జలకళ.. రైతులకు ఊరట

- ఎమ్మెల్యే డా. నేలవల విజయశ్రీ కృషితో 2 టీఎంసీల నీటి విడుదల
- రెండో పంటతో పాటు తాగునీటి సమస్యలకు ఉపశమనం



**నాయుడుపేట- సూర్య వాస్తవం :** సూళ్లూరుపేట నియోజకవర్గ రైతుల ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ నిరంతరం చేస్తున్న కృషి ఫలితంగా స్వర్ణముఖి నదికి 2 టీఎంసీల నీరు విడుదల కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న నాయకురాలిగా ఎమ్మెల్యే విజయశ్రీ నిలిచారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.జె. రాజేష్ కొనియాడారు. గత నెలలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో నియోజకవర్గ రైతుల ఇబ్బందులను ఎమ్మెల్యే విజయశ్రీ బలంగా ప్రస్తావించారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో జీఓ నెం.365 (ప్యాకేజీ-10) ప్రీ-క్లోజర్ కారణంగా వేల ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ప్రత్యేకంగా 14ఆర్ కాలువ విస్తరణ, 8వ బ్రాంచ్ కాలువను తడ మండలం రామాపురం వరకు పొడిగించే అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడంతో చివరి ఎకరానికి కూడా సాగునీరు అందే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం తీవ్ర వేసవి పరిస్థితుల్లో సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరైన సమయంలో నీటిని విడుదల చేయించడం ఎమ్మెల్యే పరిపాలనా దక్షతకు నిదర్శనమని ఎస్ జే రాజేష్ పేర్కొన్నారు. రెండో పంటపై ఆశలు పెట్టుకున్న రైతులకు ఈ నీటి విడుదల వరంగా మారిందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీకి నియోజకవర్గ రైతుల తరపున, ప్రజల తరపున, టీడీపీ శ్రేణుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే నాయకత్వంలో సూళ్లూరుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జ్ఞాపకాల సందడి

### - గురువులను సన్మానించి, వారి ఆశీస్సులు పొందిన పూర్వ విద్యార్థులు



**చెన్నూరు-సూర్య వాస్తవం:** కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025- 26 పదవ తరగతికి సంబంధించిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 20 సంవత్సరాల తర్వాత కొండపేట జిల్లా పరిషత్ పాఠశాల యందు పూర్వ విద్యార్థులైన దాదిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆనందోత్సాహాల నడుమ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా భావోద్వేగాలతో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన పాత మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలు, గురువుల బోధనలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ సభ హర్షాతిరేకాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సమాజ సేవ, విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారు వారికి విద్యాబుద్ధులు, నేర్పినట్టి గురువులను సన్మానిస్తూ వారి సేవలను కొనియాడారు. అప్పటి గురువులైన హిందీ పండిట్ నారాయణ, లెక్కల మాస్టర్ నాగరాజ్, సైన్స్ ఉపాధ్యాయులు అనంత కృష్ణ, మాధవి లత, హసీనా, జయరాం, లక్ష్మీదేవి, పి ఈ టి ఉపాధ్యాయులు రమణ, జయరాం వంటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాత ఫోటోలను ప్రదర్శించడంతో అందరూ అప్పటి జ్ఞాపకాలలో మునిగిపోయారు. చివరగా భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఇలాంటి కలయిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం ఈ కార్యక్రమానికి కారకులైన పూర్వ విద్యార్థులు దాదిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, దుంప మురళీమోహన్ రెడ్డి, మునిమడుగు నరసింహులు, వడల శ్రీనివాసులు, గంట ఉదయ్ కుమార్ లను గురువులు, పూర్వ విద్యార్థులందరూ కూడా ఎంతో ప్రశంసించి, వారిని సన్మానించడం జరిగింది.

# చెన్నూరులో ఎల్లమ్మ (ఎల్లమాంబ) జాతర ప్రశాంతం

- కట్టు తిట్టమైన భద్రత మధ్య శ్రీ పోతులూరుయ్య ఊరేగింపు
- ఊరేగింపులో కర్ర సాము వివిధ రకాల విన్యాసాలుతో చిందులు
- ఎల్లమ్మ ఆలయం వద్ద అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు





**చెన్నూరు-సూర్య వాస్తవం:** చెన్నూరు ఎల్లమ్మ( ఎల్లమాంబ) జాతర ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం మూడు గంటల నుంచి బ్రాహ్మణ వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి పోతులూరయ్య స్వామి విగ్రహాన్ని ట్రా క్టర్ పై ఉంచి అలంకరణ అనంతరం డప్పుల వాయిద్యాల మధ్య ఊరేగిపు ప్రారంభమైంది. వందలాదిమంది కర్ర సాము చేసుకుంటూ వివిధ విన్యాసాలతో చిందులు వేస్తూ ఊరేగింపు కొనసాగింది. బస్టాండ్ పార్కు వీధి బ్రాహ్మణ వీధి, తాహశీల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ మీదుగా ఎల్లమ్మ దేవాలయం వరకు ఈఊరేగింపు కొనసాగింది. పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ ఎస్.కె చాంద్ భాషా పోలీసులు పోతులూరి స్వామికి పూలమాల కాయా కర్పూరం సమర్పించారు. ఇది ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్నటువంటి సంప్రదాయ జాతర కాబట్టి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ ఎస్.కె చాంద్ భాషా ఆధ్వర్యంలో. పలువురు ఎస్సైలు పలువురు కానిస్టేబుళ్లు ఇతర పోలీసులు విజిలెన్స్ బందోబస్తు పాల్గొన్నారు. మండల తాహశీల్దార్ విజయ్ కుమారి జాతరను పర్యవేక్షించారు. జాతరలో వీఆర్వోలు వీఆర్ఏలను భద్రతకు ఉపయోగించారు. ఎల్లమ్మ ఆలయం వద్ద సాయంత్రం భక్తుల కిటకిటతో పోటెత్తారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం వద్ద మహిళా పోలీసులను భద్రత కోసం వినియోగించారు. సాయంత్రం చెన్నూరు కు చెందిన కోలాట బృందం వారిచే కోలాటం నిర్వహించారు. ఏడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# విజయ్ గురించి నటి లైలా ఏమన్నారంటే..!

విజయ్‌తో కలిసి గతంలో నటించిన లైలా
విజయ్ సహృదయుడని ప్రశంస
ఆయన పాలకుడిగా రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని వ్యాఖ్య



తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన విజయ్ కు సినీ పరిశ్రమ నుంచి మద్దతు పెరుగుతోంది. ముఖ్యంగా విజయ్‌తో గతంలో స్క్రీన్ పంచుకున్న నటి లైలా ఆయన వ్యక్తిత్వం గురించి ఆసక్తికర వ్యాఖ్యల చేశారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో లైలా మాట్లాడుతూ... విజయ్ కేవలం గొప్ప నటుడు మాత్రమే కాదని, అంతకు మించి ఒక సహృదయుడని కొనియాడారు. తోటి వారికి సహాయం చేసే గుణం ఉన్న వ్యక్తి పాలకుడిగా రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని అన్నారు. సినిమాల్లో ఆయన ప్రదర్శించే క్రమశిక్షణ, అంకితభావం ఇప్పుడు ప్రజా సేవలో కూడా ప్రతిబింబిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సుమంత్ ప్రభాస్ హీరోగా నటించిన 'గోదారి గట్టుపైన' చిత్రం నిన్ననే (మే 8) విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమాలో లైలా పోషించిన పాత్రకు మంచి గుర్తింపు లభిస్తోంది. ఒకప్పుడు హీరోయిన్‌గా అలరించిన ఆమె, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు.

# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి: శోభిత ధూళిపాళ



మనల్ని మనం గౌరవించుకోవడం ముఖ్యమన్న శోభిత
మహిళలు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని సూచన
అప్పుడే మహిళలు సమాజంలో ఎత్తుకు ఎదుగుతారని వ్యాఖ్య

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది. శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

# పెద్ది ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్...
## సౌత్‌లో కాదు, నార్త్ లో!




భోపాల్‌లో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈవెంట్
మే 16న జరగనున్న వేడుకలో ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్
రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా
ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న సినిమా విడుదల
క్రికెటర్‌గా, పహిల్వాన్‌గా రామ్ చరణ్ విభిన్న పాత్ర

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

ఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన 'పెద్ది పహల్వాన్' క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది.

ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. 'పెద్ది' చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.



# ఉర్విల్ పటేల్ సునామీ బాదుడు..
## 13 బంతుల్లోనే 50 రన్స్.. ఐపీఎల్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు సమం

- 13 బంతుల్లో హాఫ్ సెంచరీతో ఉర్విల్ పటేల్ సంచలనం
- ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ రికార్డు సమం
- సీఎస్కే తరఫున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు
- తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన తొలి ఐపీఎల్ బ్యాటర్‌గా రికార్డు
- భావోద్వేగంతో తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చిన ఉర్విల్





ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) టాప్ ఆర్డర్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ సంచలనం సృష్టించాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన ఐపీఎల్ ఫిఫ్టీ రికార్డును సమం చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు.

ఈ మ్యాచ్‌లో ఉర్విల్ మొత్తం 23 బంతులు ఎదుర్కొని 8 సిక్సర్లు, 2 ఫోర్ల సహాయంతో 282.6 స్ట్రైక్ రేటుతో 65 పరుగులు చేశాడు. గతంలో 2023 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 13 బంతుల్లోనే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఉర్విల్ పటేల్ ఆ రికార్డును అందుకున్నాడు. అంతేకాకుండా, సీఎస్కే తరఫున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా కూడా సరికొత్త చరిత్ర సృష్టించాడు.

సంజూ శాంసన్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన ఉర్విల్, ఆరంభం నుంచే లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అవేష్ ఖాన్ వేసిన ఓవర్లో మూడు సిక్సర్లు, ఆ తర్వాత దిగ్వేశ్ రాఠీ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. ముఖ్యంగా, ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ ఆడిన తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు.

హాఫ్ సెంచరీ పూర్తి కాగానే ఉర్విల్ తన పాకెట్ నుంచి ఒక చిన్న నోట్‌ను తీసి "ఇది నీకోసం నాన్న" (ఠష్ట్రఱం ఱం టశీతీ ఎశీబ, ఖుఎ) అని రాసి ఉన్న కాగితాన్ని ప్రదర్శించి తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చాడు. ఆ సమయంలో స్టేడియం మొత్తం "ఉర్విల్, ఉర్విల్" నినాదాలతో మార్మోగింది. ఉర్విల్ ఇన్నింగ్స్ సాయంతో పవర్‌ప్లేలో సీఎస్కే 97/1 స్కోరు చేసి, చెపాక్‌లో అత్యధిక పవర్‌ప్లే స్కోరు రికార్డును కూడా నెలకొల్పింది. చివరకు షాబాజ్ అహ్మద్ బౌలింగ్‌లో ఉర్విల్ ఔటైనప్పటికీ, సీఎస్కే భారీ స్కోరుకు పటిష్ఠమైన పునాది వేశాడు.

# భువనేశ్వర్ మ్యాజిక్..
## ముంబై ఇండియన్స్ తడబాటు

ఐపీఎల్ 2026లో భాగంగా ఆర్సీబీతో ముంబై ఇండియన్స్ మ్యాచ్
20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసిన ముంబై
4 వికెట్లతో చెలరేగిన బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్
ముంబై ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ అర్ధ శతకం
బెంగళూరు విజయ లక్ష్యం 167 పరుగులు


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ (4/23) అద్భుత ప్రదర్శనతో ముంబై బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. తిలక్ వర్మ (57) అర్ధ శతకంతో రాణించాడు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా భువనేశ్వర్ కుమార్ తన పదునైన బౌలింగ్‌తో ముంబై టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (22) దూకుడుగా ఆడినా, భువీ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఆ తర్వాతి బంతికే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో ముంబై 28 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ (47), తిలక్ వర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ధాటిగా ఆడుతున్న ధీర్‌ను రసిఖ్ సలామ్ దార్ ఔట్ చేయగా, అర్ధ శతకం పూర్తి చేసుకున్న తిలక్ వర్మను కూడా భువనేశ్వర్ పెవిలియన్ చేర్చాడు. దీంతో ముంబై భారీ స్కోరు ఆశలకు గండిపడింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్‌కు తోడుగా హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్, షెపర్డ్ తలో వికెట్ పడగొట్టారు.



# ఫీజురీయింబర్స్‌మెంట్‌కు కొత్త రూల్




**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌లో పేరు సరిపోలాలి.. లేదంటే దరఖాస్తు ముందుకెళ్లదు. ఈ మేరకు ఫీజుల చెల్లింపు కొత్త విధానంలో తెలంగాణ ప్రభుత్వం సంస్కరణను తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో దాదాపు 20శాతం మంది ఆధార్‌లో మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఒకవేళ తప్పులు ఉంటే ఈ వేసవి సెలవులు ముగిసే లోపు సరి చేసుకోవాలని సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియలో కీలక సంస్కరణను తీసుకొచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజ్, స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో.. పదోతరగతి మెమోలో ఉన్న పేరు.. ఆధార్‌లోని పేరు, ఇంటిపేరు ఒకేలా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఈ రెండు సరిపోలకపోతే విద్యార్థి దరఖాస్తు ప్రాసెస్ చేయరు.. అక్కడే ఆగిపోతోంది. ఈ మేరకు విద్యార్థులు పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ (పుట్టినతేదీ), ఏ సంవత్సరంలో పదోతరగతి పూర్తయ్యింది వంటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు సంబంధించి ఈ వివరాలన్నీ సరిపోలితేనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వస్తుంది.విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో కులం, ఉపకులం, ఆధార్ నంబరు, విద్యార్థి మొబైల్ నంబరు, యూనివర్సిటీ, జిల్లా, మండలం, కాలేజీ పేరు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాల్లో పదోతరగతి మెమోలో, ఆధార్‌లో పేరు సరిపోలితేనే దరఖాస్తు ప్రాసెస్ ప్రారంభమవుతుంది. ఇలా విద్యార్థి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఓ ఐడీ వస్తుంది.. అప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ దరఖాస్తు తొలివిడత పూర్తవుతుంది. అలాగే రెన్యువల్ విద్యార్థుల ఆధార్, పదోతరగతి పేరు సరిపోలాల్సిందే అంటున్నారు అధికారులు. తొలివిడతలో దరఖాస్తు పూర్తిచేసిన విద్యార్థులు మీసేవ కేంద్రాల్లో ఆధార్ ఆథెంటికేషన్ ప్రాసెస్ పూర్తిచేయాలి. అనంతరం విద్యార్థులు దరఖాస్తులో వివరాలు పూర్తిచేసి, ఆన్‌లైన్లో సమర్పించాల్సి ఉంటుంది.

ప్రతి ఏటా రాష్ట్రంలో ట్యూషన్ ఫీజుల కోసం ఏటా 12 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరందరికి ప్రభుత్వం రూ.2400 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు గతంలో ఆధార్ ధ్రువీకరణ చేస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరయ్యేది. తెలంగాణలో జాతీయ ఉపకార వేతనాల విధానం ప్రకారం ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు చెల్లిస్తున్నట్లుగా ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు వారి వ్యక్తిగత బ్యాంకు అకౌంట్‌లలో నేరుగా ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కొత్త విధానం ప్రకారం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటే దాదాపు 20 శాతం మంది ఆధార్‌లో పేరు సవరించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

ఈ వేసవి సెలవులు ముగిసేలోగా.. ఆధార్‌లో పేర్కొన్న పేరు, ఇంటిపేరులో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభమయ్యే నాటికి దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాదు తప్పనిసరిగా ఆధార్ మొబైల్ అనుసంధానం చేసుకోవాలి. ఆధార్ లింక్ చేసి ఉన్న బ్యాంక్ అకౌంట్ కూడా ఉండాలి. విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో వివరాలు, ఆధార్ నంబర్ తనిఖీ తర్వాతే ఫీజులు మంజూరు చేస్తారు. మంజూరవుతాయి.

# హైదరాబాద్‌లో నీటిగండం...



**హైదరాబాద్ -సూర్య వాస్తవం:**
ఎండ తీవ్రత ఎలా పెరుగుతుందో.. హైదరాబాద్ లో నీటి కష్టాలు కూడా అలాగే పెరుగుతున్నాయి. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. వేసవి ఇంకా ముగియకముందే భూగర్భ జలాలు ఇంత దారుణంగా అడుగంటిపోవడం రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి ఎద్దడికి ముందస్తు హెచ్చరికగా కనిపిస్తోంది. నగరం కాంక్రీట్ అడవిలా మారుతున్న తరుణంలో, వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందన్నది కాదనలేని వాస్తవం. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. కేవలం ఒక్క నెలలోనే నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడం గ్రేటర్ వాసులను భయాందోళనలకు గురిచేస్తోంది. భూగర్భ జల శాఖ తాజా గణాంకాల ప్రకారం, నగరంలోని మెజారిటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రమాదకర స్థాయికి నీటి మట్టాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో భూగర్భ జలాల పరిస్థితి ఇలా ఉంది. హైదరాబాద్‌లోని సుమారు 80 శాతం ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే తక్కువ లోతుకు పడిపోయాయి. దీనివల్ల సాధారణ బోర్ల నుంచి నీరు రావడం కష్టతరంగా మారింది. నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఇక్కడ భూగర్భ జలాలు ఏకంగా 32 మీటర్ల (సుమారు 105 అడుగులు) లోతుకు పడిపోయాయి. అంటే ఇక్కడ నీరు దొరకాలంటే భూమిని మరింత లోతుగా తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేగంగా మారుతున్న గణాంకాలు గతంతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గే వేగం పెరగడం నిపుణులను ఆశ్చర్యపరుస్తోంది. గత నెల రోజుల్లోనే పలు ప్రాంతాల్లో నీటి మట్టం సగటున 2 మీటర్ల మేర తగ్గడం గమనార్హం. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి, ఉన్న వనరులు కూడా త్వరగా హరించుకుపోతున్నాయి. దీనివల్ల ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. పరిష్కార మార్గాలు నీటి మట్టాలు ఇంత వేగంగా పడిపోవడానికి ప్రధాన కారణాలను అన్వేషించి పరిష్కరించుకోవాలి. నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణాలు, వందలాది బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు త్వరగా అయిపోతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడు ఆ నీటిని భూమిలోకి ఇంకించే 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' గుంతలు చాలా చోట్ల పనిచేయకపోవడం లేదా అసలు లేకపోవడం ప్రధాన సమస్య. నీటిని నిల్వ చేసే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతో భూగర్భ జలాలు పునరుద్ధరణ కావడం లేదు. హైదరాబాద్‌లోని ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో కేప్ టౌన్ వంటి 'డే జీరో' (నీరు పూర్తిగా అయిపోయే రోజు) పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం, నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారానే మన నగరాన్ని నీటి సంక్షోభం నుంచి కాపాడుకోగలం.

# తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలల కోసం భారీ స్థాయిలో గడ్డి విరాళం



**తిరుమల--సూర్య వాస్తవం:** జగ్గంపేట నియోజకవర్గం నుంచి అందించడం విశేషం. ఈరోజు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ , ఆధ్వర్యంలో జగ్గంపేట నుంచి సుమారు 180 లారీలలో 1800 టన్నుల గడ్డిని తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలకు అందజేశారు.ఈ సేవా కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ పనబాక లక్ష్మి ,పాల్గొని గోసేవకు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆమె అన్నారు.ఈ సందర్భంగా టిటిడి అదనపు ఈవో ,సిహెచ్ వెంకయ్య చౌదరి,టిటిడి బోర్డు సభ్యులు జానకీదేవి, జి. భానుప్రకాశ్ రెడ్డి , ఎన్. సదాశివరావు , శాంతారామ్ ,, దర్శన్ , ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవిఎన్ శివకుమార్ , ఏవీఎస్వో శ్రీ రమేష్ , వైద్యులు డా. భువన , డా. అనిల్ , మేనేజర్లు మృదుల, గౌరీ ,అసిస్టెంట్ డైరెక్టర్ , పార్థసారథి , తదితరులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో గోశాలల నిర్వహణ మరింత బలోపేతం అవుతుందని, గోసేవ ద్వారా ధార్మిక సేవకు అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.



# ఆప్యాయత అభిమానుల విందులో ఎంపీ అవినాష్ రెడ్డి..



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల లోని స్థానిక నందిక ఆసుపత్రి సమీపంలో నివాసం ఉన్న బలిజ సంఘ నాయకులు బత్తెన శేఖర్ ఆదివారం ఏర్పాటు చేసిన ఆప్యాయత విందు కార్యక్రమంలో,పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , వైఎస్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బలిజ సంఘం నాయకులు ఎంపీ అవినాష్ రెడ్డిని ఘన స్వాగతం పలికారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొని, శేఖర్ కుటుంబ సభ్యులతో వైసిపి నాయకులు ఆప్యాయంగా పలకరించగా వారితో కొద్దిసేపటి సమయం కేటాయించి వారితో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , సీనియర్ నాయకులు కోడి రమణ, బలిజ సంఘ అధ్యక్షులు గూడూరు ప్రసాద్, సోపాల వీరా, కొంగనపల్లి మురళి,ఆంజనేయులు, లక్ష్మి నారాయణ బలిజ సంగీయులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన 2026



**తిరువనంతపురం -సూర్య వాస్తవం :** 2026 లో కేరళ శాసనసభ ఎన్నికలు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ ఎన్నికల్లో ముస్లిం ఓటర్లు ఎక్కువగాఉన్న తరనూర్ శాసనసభ నియోజకవర్గం నుండి క్రిస్టియన్ అభ్యర్థి వి.ఎస్. జాయ్ విజయం సాధించారు. హిందు ఓటర్లు అధికంగా ఉండే కలమసేరి నియోజకవర్గం నుండి ముస్లిం అభ్యర్థి వి. ఇ. అబ్దుల్ గఫ్ఫార్ విజయఢంకా మ్రోగించారు. క్రిస్టియన్ ఓటర్లు అధికంగా ఉండే కొచ్చి నియోజకవర్గం నుండి ముస్లిం అభ్యర్థి మహమ్మద్ షియాస్ ఘన విజయం సాధించారు. మానవత్వమే మతం. సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు. సర్వే జనా సుఖినోభవంతు.

# డిలిమిటేషన్ స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం

## - హాజరైన ఉరవకొండ జనసేన పార్టీ ఇంచార్జి గౌతమ్ కుమార్

**ఉరవకొండ -సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలో ఆదివారం జరిగిన జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక అంశాలపై చర్చించడం జరిగింది. ఇది పార్టీ బలోపేతానికి ఎంతో అవసరం.మాజీ మంత్రి,జనసేన పార్టీ కీలక నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు జనసేన పార్టీ నాయకులు. చిలకం మధుసూదన్ రెడ్డి అనంతపురం జిల్లా అధ్యక్షులు ,అహుడా చైర్మన్. టీ సి వరుణ్ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జి. గౌతమ్ కుమార్ నియోజ కవర్గాల పునర్విభజన, స్థానిక ఎన్నికల వ్యూహరచన అనేది క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసి, ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నందున, రాబోయే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉరవకొండ నియోజకవర్గ నాయకులందరూ కలిసికట్టుగా పాల్గొనడం పార్టీ ఐక్యతను చాటి చెబుతోంది. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షుడుచంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ్, బెలుగుప్ప మండల అధ్యక్షుడు సుధీర్, విడపనకల్లు మండల అధ్యక్షుడు గోపాల్, మణి కుమార్



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )